ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 17.04.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. నారీ శక్తి వందన్ అధినియం 106వ రాజ్యాంగ సవరణ చట్టం 2023 - ఈరోజు నుండి అధికారికంగా అమలులోకి వచ్చింది.

2. రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్ వరుసగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

3. ఇజ్రాయెల్, లెబనాన్ దేశాల మధ్య 10 రోజుల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

**4.** ఐపిఎల్ క్రికెట్ లో ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు తలపడతాయి.

**NOTIFIED-WOMEN RESERVATION ACT**

నారీ శక్తి వందన్ అధినియం 106వ రాజ్యాంగ సవరణ చట్టం, 2023 - ఈరోజు నుండి అధికారికంగా అమలులోకి వచ్చింది. 2023లో పార్లమెంటు ఆమోదించిన ఈ చట్టం, దేశంలోని వ్యవస్థల్లోని అన్ని స్థాయిలలో మహిళలకు సమాన ప్రాతినిధ్యాన్ని కల్పించడంలో ఒక మైలురాయిగా నిలవనుంది. ఈ చట్టం ప్రకారం, లోక్‌సభతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాల శాసనసభలు, కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీలో మహిళలకు మూడవ వంతు 33 శాతం సీట్లను రొటేషన్ పద్ధతిలో కేటాయించడం జరుగుతుంది.

NSD

**PM SUBHASHITAM**

భారతదేశ బలానికి నారీ శక్తి ఒక గొప్ప నిదర్శనమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. దేశంలోని తల్లులు, సోదరీమణులు, కుమార్తెలు తమ అచంచలమైన సంకల్పంతో ప్రతి రంగంలోనూ భారత్ గర్వపడేలా చేస్తున్నారని ఆయన సామాజిక మాధ్యమ వేదికగా కొనియాడారు. వారి సేవా నిరతి, అంకితభావం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రధానమంత్రి అన్నారు.

NSD

## LS WOMEN'S RESERVATION

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచే లక్ష్యంతో ప్రవేశపెట్టిన రాజ్యాంగ 131వ సవరణ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లులపై లోక్‌సభలో చర్చ కొనసాగుతోంది. ఈ మూడు బిల్లులపై ఈరోజు మధ్యాహ్నం ఓటింగ్ జరుగుతుంది.

చర్చలో పాల్గొన్న డీఎంకే ఎంపీ కనిమొళి ఈ బిల్లులను తీవ్రంగా వ్యతిరేకించారు. 2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని ప్రభుత్వం నిన్న రాత్రి హడావిడిగా నోటిఫై చేయడంపై ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పార్లమెంటులో దీనిపై చర్చ జరుగుతున్న సమయంలోనే ఈ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఏముందని ఆమె ప్రశ్నించారు. తమిళనాడుతో పాటు ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలను అడ్డుకోవడానికే ప్రభుత్వం ఈ బిల్లులను ప్రవేశపెట్టిందని ఆరోపించారు. ఒకవేళ ఈ పునర్విభజన బిల్లు న్యాయంగానే ఉందని ప్రభుత్వం భావిస్తే, దీనిని తమిళనాడు శాసనసభలో ఎందుకు ప్రవేశపెట్టడం లేదని కనిమొళి ప్రశ్నించారు.

కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ మాట్లాడుతూ… మహిళా రిజర్వేషన్ల విషయంలో దేశంలో దాదాపు అన్ని రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం ఉందని పేర్కొన్నారు. అయితే, రిజర్వేషన్ల అమలును పార్లమెంటు విస్తరణతో, 2011 జనాభా లెక్కల ఆధారంగా చేసే నియోజకవర్గాల

పునర్విభజనతో ముడిపెట్టడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

NSD

**RIJIJU- WPR**

రాజ్యాంగ 131వ సవరణ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లులపై ప్రతిపక్షాల విమర్శలపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. గతంలో అమలు కాని పాత చట్టాలను అమలు చేసే ప్రక్రియలో భాగంగానే నారీ శక్తి వందన్ అధినియం నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. ఇది నిరంతరం జరిగే ప్రక్రియలో భాగమని, ఈ అంశాన్ని రాజకీయం చేయవద్దని రిజీజు ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. సభలో చర్చ ఇంకా కొనసాగుతోంది.

NSD

**RS – HARIVANSH**

రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్ వరుసగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభా నాయకుడు జేపీ నడ్డా హరివంశ్ పేరును ప్రతిపాదిస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, సభ దీనిని ఆమోదించింది. హరివంశ్ మూడవసారి ఈ బాధ్యతలు చేపట్టడంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా హరివంశ్ తన అనుభవంతో సభా కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా, నిర్మాణాత్మకంగా నిర్వహించారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో సభ గౌరవం మరింత ఉన్నత శిఖరాలకు చేరుతుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.

రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే కూడా హరివంశ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పదవిని చేపట్టిన మొట్టమొదటి నామినేటెడ్ సభ్యుడు హరివంశ్ అని పేర్కొన్నారు. డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్ ప్రతిపక్షాల ప్రయోజనాలను కాపాడతారని, సభలో వారికి తగినంత సమయం కేటాయిస్తారని ఆశిస్తున్నట్లు ఖర్గే పేర్కొన్నారు.

NSD

**WB CAMPAIGN**

పశ్చిమ బెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈరోజు కూచ్ బెహర్ నార్త్, కూచ్ బెహర్ సౌత్ ప్రాంతాల్లో రెండు బహిరంగ సభల్లో పాల్గొంటారు. అనంతరం దుర్గాపూర్ వెస్ట్ లో రోడ్ షో నిర్వహించి, సాయంత్రం దమ్ దమ్ సెంట్రల్ జైలు మైదానంలో భారీ ర్యాలీని ఉద్దేశించి ప్రసంగిస్తారు. మరోవైపు బీజేపీ తరపున మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈరోజు బెంగాల్ లో పర్యటిస్తారు. కస్బాలో రోడ్ షో నిర్వహించిన అనంతరం ఎంటల్లీలో జరిగే బహిరంగ సభలో ఫడ్నవీస్ ప్రసంగిస్తారు.

NSD

**UN CHIEF**

ఇజ్రాయెల్, లెబనాన్ దేశాల మధ్య 10 రోజుల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు, లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్‌లతో జరిపిన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 1983 తర్వాత ఇరు దేశాల మధ్య నేరుగా చర్చలు జరగడం ఇదే మొదటిసారి. శాశ్వత శాంతి దిశగా చర్చలు జరిపేందుకు ఇరు దేశాల నాయకులను ట్రంప్ వైట్ హౌస్‌కు ఆహ్వానించారు. ఈ ఒప్పందాన్ని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ స్వాగతించారు.

NSD

**TRUMP - IRAN- VICTORY**

ఇరాన్‌పై అమెరికా త్వరలోనే విజయం సాధిస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు. ఇరాన్ సైనిక సామర్థ్యం గణనీయంగా తగ్గిందని, ప్రస్తుతం ఆ దేశానికి నౌకాదళం కూడా లేదని తెలిపారు. గతంలో బాసిజ్ పారామిలిటరీ దళం అధిపతి - గులాంరెజా సోలేమానీ వంటి ఇరాన్ కమాండర్లపై అమెరికా జరిపిన సైనిక చర్యలను గుర్తు చేశారు. అమెరికా సైనికులపై దాడులకు ఇరాన్ బాధ్యత వహించాలని ట్రంప్ హెచ్చరించారు.

NSD

## VP-SRI LANKA VISIT

భారత ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈనెల 19వ తేదీ నుండి రెండు రోజుల పాటు శ్రీలంకలో పర్యటిస్తారు. ఉపరాష్ట్రపతి హోదాలో ఆయన శ్రీలంకకు వెళ్లడం ఇదే మొదటిసారి. ఈ పర్యటనలో భాగంగా ఆయన శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో సమావేశమవుతారు. అలాగే ఆ దేశ ప్రధానమంత్రి డాక్టర్ హరిణి అమరసూర్యతో పాటు ఇతర ప్రముఖులను, అక్కడి భారతీయ సమాజానికి చెందిన నాయకులను కలుసుకుంటారు.

NSD

**DAY PM- CHANDRA SHEKHAR**

మాజీ ప్రధానమంత్రి చంద్రశేఖర్ శత జయంతి వేడుకల సందర్భంగా ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాళులర్పించారు. చంద్రశేఖర్ గొప్ప ప్రజా నాయకుడని, సామాన్య ప్రజల ఆకాంక్షల పట్ల ఆయనకు ఉన్న అవగాహన అద్భుతమని మోదీ కొనియాడారు. ఆయన ఆలోచనలు, దేశాభివృద్ధికి చంద్రశేఖర్ చేసిన కృషి గురించి నేటి యువత తెలుసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఉప రాష్ట్రపతి న్యూఢిల్లీలో చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.

NSD

**VP-RADHAKRISHNAN**

ఈరోజు మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ రాధాకృష్ణన్ గొప్ప తత్వవేత్తగా, రాజనీతిజ్ఞుడిగా, గొప్ప ఉపాధ్యాయులలో ఒకరిగా నిలిచిపోయారని ఉప రాష్ట్రపతి కొనియాడారు.

NSD

**ఐపీఎల్**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు, ముంబై ఇండియన్స్ పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 196 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ జట్టు మరో 21 బంతులు మిగిలి ఉండగానే అందుకుంది.

ఇక ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో రాత్రి 7 గంటల 30 నిమిషాలకు గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు తలపడతాయి.

NSD

**IMD- WEATHER**

ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, రాయలసీమ ప్రాంతాల్లో ఈరోజు వడగాల్పులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అలాగే హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన పడే అవకాశం ఉండడంతో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఉత్తరాఖండ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో రేపటి వరకు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఢిల్లీ, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, తమిళనాడు తీర ప్రాంతాల్లో ఉక్కపోత ఎక్కువగా ఉంటుందని ఆ శాఖ పేర్కొంది.

NSD

**NEELAM DP-I 17.04.2026**

**NOTIFIED-WOMEN RESERVATION ACT**

The One Hundred and Sixth Constitutional Amendment Act, 2023, Nari Shakti Vandan Adhiniyam has come into force from today. In 2023, the Parliament passed the act, marking a historic milestone in its national journey to foster equitable representation of women in public life at all levels of the federal structure. This landmark legislation rotationally reserves one-third of all seats for women in Lok Sabha, and in all State Legislative Assemblies, including Legislative Assembly of National Capital Territory of Delhi.

**SAKLEN/1203 HRS**

**VISHNU DP-I 17.04.2026**

**PM SUBHASHITAM**

Prime Minister Narendra Modi today asserted that feminine power is the hallmark of a strong India. Mr Modi said this while sharing a Sanskrit Subhashitam in a social media post, highlighting the strength and contribution of Nari Shakti. The Prime Minsiter noted that the Mothers,

Sisters, and Daughters of the nation are enhancing the pride of Bharatvarsha in every field today with their unbreakable resolve, devotion, and spirit of service.

**<><><> VISHNU/1059 HRS**

**NEELAM :: MADHVI DPP 17.04.2026**

**LS WOMEN'S RESERVATION**

Lok Sabha today resumed discussion on Constitution (One Hundred and Thirty-First Amendment) Bill, 2026, the Delimitation Bill, 2026, and the Union Territories Laws (Amendment) Bill, 2026. The three bills are intended to increase the participation of women in the Lok Sabha and the assemblies of States and Union Territories. Voting on the three bills is scheduled to take place this afternoon.

Participating in the debate, DMK MP K Kanimozhi opposed the bills saying it is shocking that Centre notified the women's reservation law, passed in 2023, last night. She questioned the need for this move when discussion is taking place on Women's Reservation in Parliament. Ms Kanimozhi alleged that government has introduced the three bills in this special sitting in order to disrupt the ongoing elections in Tamil Nadu and other states. She claimed that these bills are disguised as if they are in support of women's reservation, but are actually against the Indian federal structure. She asked why the Delimitation Bill is not being placed in Tamil Nadu legislature if the government is confident that the Delimitation Bill is fair.

Congress MP Shashi Tharoor said today, nation stands at the threshold of near unanimous political consensus in favour of women's reservation. He expressed concern that implementation of women's reservation has been tethered to the expansion of Parliament and to numbers from the 2011 Census and an exercise of delimitation. The discussion is underway.

**<><>SUPARNA/ DIPENDRA/ MAIL/ 1152 HRS**

**NEELAM :: MADHVI DPP 17.04.2026**

**RIJIJU- WPR**

Parliamentary Affairs Minister Kiren Rijiju has said that the Nari Shakti Vandan Adhiniyam notification has been issued to implement old laws that were not implemented earlier. Speaking to media at the Parliament premises, Mr. Rijiju emphasized that this is part of an ongoing process and further urged the Opposition not to politicize the matter.

**BYTE- RIJIJU- IN NSD WHATSAPP**

**<><><> VISHNU/ MAIL/ 1149 HRS**

**NEELAM :: MADHVI DPP 17.04.2026**
**RS - HARIVANSH**

Harivansh has been elected as Deputy Chairman of the Rajya Sabha for the third consecutive time. He was elected unopposed. Leader of the House in the Rajya Sabha J P Nadda moved the motion to choose Harivansh as the Deputy Chairman of the Upper House.

Prime Minister Narendra Modi congratulated Harivansh for being elected as the Deputy Chairman for the third time. Mr Modi said, the experience Harivansh brought to the House over the years has been duly endorsed today. He said, everyone has witnessed the House becoming more effective under his leadership. The Prime Minister said that his wisdom has contributed to making the atmosphere of the House more mature and constructive. Mr Modi expressed confidence that his new tenure as Deputy Chairman will continue with the same spirit and dedication. He said that with the collective efforts of all the MPs, the dignity of the House will reach even greater heights.

**(Byte - Narendra Modi)**

Leader of the opposition in the Rajya Sabha, Mallikarjun kharge also congratulated Harivansh. He said, Harivansh is the first nominated member to assume this office. Mr Kharge expressed concern that the post of Deputy Speaker in the Lok Sabha has remained vacant since 2019. He ex[pressed hope that the deputy chairman will look after the interests of the Opposition and allocate them adequate time within the House.

**(Byte - Harivansh)**

**<><>DIPENDRA/SUPARNA/ MAIL/ 1153 HRS**

**NEELAM DP-I 17.04.2026**
**VP-RADHAKRISHNAN**

Vice President C P Radhakrishnan has paid tribute to former President, Dr Sarvepalli Radhakrishnan, on his death anniversary today. In a social media post, the Vice President said that Dr Sarvepalli Radhakrishnan was an eminent philosopher, distinguished statesman, and one of India’s greatest teachers. The Vice President added that Dr Radhakrishnan dedicated his life to the pursuit of knowledge and the

shaping of young minds. The Vice President said that his life remains a testament to the power of learning, humility, and service to the nation. He wished that Dr Radhakrishnan's enduring legacy motivate all to uphold the values of wisdom, integrity, and compassion in the lives.

**SAKLEN/1047 HRS**

**SHUKLA::BK DP-I 17.04.2026**

**WB CAMPAIGN**

With Assembly elections approaching, campaigning across West Bengal is in full swing. Trinamool Congress leader and Chief Minister Mamata Banerjee will hold two public meetings today - one in Cooch Behar North and another in Cooch Behar South - followed by a road show in Durgapur West. Later in the afternoon, she is scheduled to address a rally at Dum Dum Central Jail Ground. On the other hand, for BJP Maharashtra Chief Minister Devendra Fadnavis will reach in the state today. He will hold a press conference in the morning, meet with business leaders in the afternoon, and later join a roadshow in Kasba before addressing a rally in Entally this evening.

**Sandipon Dasgupta/Kolkata/MAIL/0940**

**SHUKLA DP-II 17.04.2026**

**TRUMP - IRAN- VICTORY**

US President Donald Trump said that the United States is heading towards victory very shortly against Iran while making strong remarks on military developments involving Iran and past US operations in the region.

Speaking at an event, Trump suggested progress in ongoing strategic actions and claimed significant degradation of Iranian capabilities. He described Iran as a tough, smart country while asserting that its military capacity had been severely reduced and they (Iran) have no Navy left. Trump also referred to past US military actions targeting Iranian commanders, including Gholamreza Soleimani, head of the Basij paramilitary force. He alleged that Soleimani was responsible for attacks on US personnel and referenced wounded American soldiers. The remarks come amid heightened tensions in West Asia and ongoing diplomatic and security developments involving the United States and Iran, including ceasefire-related negotiations and maritime security concerns.

**VISHAL/ANI/0930**

**SHUKLA MP-II 17.04.2026**

**ISRAEL-LEBANON CEASEFIRE**

US President Donald Trump has announced a 10-day ceasefire between Israel and Lebanon. The announcement followed what Trump described as excellent conversations with Lebanese President Joseph Aoun and Israeli Prime Minister Benjamin Netanyahu, both of whom he said agreed to the pause in order to pursue peace. Trump has also invited both leaders to the White House for the first meaningful talks between the two countries since 1983.

The ceasefire grew out of direct negotiations that began Tuesday, when the Lebanese and Israeli ambassadors to the United States held an in-person meeting in Washington, the first direct diplomatic contact between the two countries in decades. Netanyahu confirmed he had agreed to the temporary ceasefire but stressed that Israeli forces would remain in southern Lebanon, saying the country needed an expanded security zone to prevent attacks on Israel.

**CB/VINOD KUMAR/DUBAI/MAIL/0410**

**SHUKLA MP-I 17.04.2026**

**IMD- WEATHER**

India Meteorological Department (IMD) has forecast heat wave conditions over Chhattisgarh, Madhya Pradesh, Maharashtra, North Interior Karnataka and Rayalaseema today. The Weather Agency has also issued an orange alert for thunderstorms accompanied with hailstorms over Himachal Pradesh, Jammu and Kashmir and Ladakh for today. The Met Department has predicted thunderstorms accompanied with lightning and gusty winds over Sub Himalayan West Bengal, Sikkim, Uttarakhand, Parts of North East, Coastal Andhra Pradesh, Odisha and Rajasthan till tomorrow. Similar conditions are expected to prevail over Haryana, Chandigarh, Delhi, Karnataka and Punjab today. Furthermore, IMD said hot and humid weather is expected over Coastal Andhra Pradesh, Coastal Karnataka, Gujarat State, Kerala, Mahe, Konkan, Goa, Odisha, Tamil Nadu, Puducherry and Karaikal today.

**ISHANI/0704**

**SHUKLA DP-II 17.04.2026**

**UN CHIEF**

United Nations Secretary-General Antonio Guterres welcomed the announcement of a ceasefire between Israel and Lebanon, while commending the role of the United States in facilitating the agreement. In a post on social media, Guterres expressed hope that the ceasefire will pave the way for negotiations towards a long-term solution to the conflict & contribute to ongoing efforts toward a lasting & comprehensive peace in the region.

The Secretary-General also called on all parties to uphold the truce. He also urge everyone to fully respect the ceasefire and to comply with international law at all times. The remarks by the Secretary General come alongside ongoing diplomatic efforts led by the United States to stabilise the Israel-Lebanon border after a 10-day ceasefire was announced following intensive negotiations involving Washington, Tel Aviv, and Beirut.

**VISHAL/ANI/0935**

**SHUKLA DP-I 17.04.2026**

**DAY PM- CHANDRA SHEKHAR**

Prime Minister Narendra Modi and Vice President C P Radhakrishnan today paid tribute to former Prime Minister Chandra Shekhar on his birth anniversary. In a social media post, Prime Minister Modi said that this year marks the beginning of his 100th birth anniversary, and it is an occasion to reaffirm the nation’s commitment to realising his vision of a prosperous and just India. The Prime Minister said Chandra Sekhar remained as a mass leader endowed with courage, conviction and a deep commitment to democratic values.

The Prime Minister said he remained firmly rooted in the soil of India and was sensitive to the aspirations of ordinary citizens, bringing simplicity and clarity to public life. Mr Modi also recalled his interactions with the late leader, during which they exchanged views on national development. He called upon the youth of the country to learn more about Chandra Shekhar thoughts and his contributions to India’s progress. Meanwhile, Vice President C P Radhakrishnan paid floral tribute to the former Prime Minister

Chandra Shekhar in New Delhi.
**ISHANI/0915**

**NEELAM DP-I 17.04.2026**

**VP-SRI LANKA VISIT**

Vice President C P Radhakrishnan will be on a two day-visit to Sri Lanka from 19th of this month. This will be the first bilateral visit by the Vice President to Sri Lanka. During his visit, Mr Radhakrishnan will call on the President of Sri Lanka, Anura Kumara Disanayaka. He will also meet Sri Lankan Prime Minister, Dr Harini Amarasuriya, as well as other dignitaries and Indian diaspora leaders. Sri Lanka is a key partner in India’s Vision MAHASAGAR as well as its Neighbourhood First Policy. The visit of the Vice President to Sri Lanka follows recent high-level engagements between the two nations and will further reinforce the millenia-old people-to-people ties that bind India and Sri Lanka.

**SAKLEN/1129 HRS**